## ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యం

- సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు బాపురావు



పోతుగల్ సహకార సంఘ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు తన్నీరు బాపురావు

ముస్తాబాద్, మార్చి 29 : సహకార సంఘం ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని పోతుగల్ సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు బాపురావు పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్ సహకార సంఘం సర్వసభ్య సమావేశం శనివారం సంఘ కార్యాలయ ఆవరణలో చైర్మన్ తన్నీరు బాపురావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ బాపురావు మాట్లాడుతూ, నష్టాలో ఉన్న సంఘాన్ని లాభాల బాటకు తెచ్చి ఏ గ్రేడ్‌లో నిలిపామన్నారు. ఖాతాదారులకు సంఘ సభ్యులకు పారదర్శకంగా సేవలు ఉండాలని పూర్తిగా డిజిటలైజేషన్‌తో సేవలతో సంఘంలో ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయిస్తే అభ్యంతరం లేదని, సహకార సంఘాలకు కొంతైన లాభం కల్గుతుందని, కొన్ని సంఘాలను అప్పచెప్పాలని, స్వగృహ పుడ్స్ తయారీకి యూనిట్ ఏర్పాటుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మేర్గు రాజేశం గౌడ్, డైరెక్టర్లు కట్ట బాపురావు, గన్నె నర్సింలు, బైరి శ్రీనివాస్, గంబీరావుపేట బాలమల్లు, వెన్నమనేని లక్ష్మణ్‌రావు, సతీశ్‌చందర్‌రావు, మాధవరావు, కిర్తన్, వెంకట్‌రెడ్డి సహకార శాఖ అధికారి రాంచంద్, సిబ్బంది సీఈవో కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## అందరికీ సమానంగా పరిహారం అందించాలి

- వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్‌కు నిర్వాసితుల వినతి



వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రధాన రహదారి విస్తరణలో కోల్పోతున్న నిర్వాసితులు

వేములవాడ, మార్చి 29: ప్రధాన రహదారి విస్తరణలో నివాసాలు, దుకాణాలు కోల్పోతున్న వారందరికీ సమానంగా పరిహారం అందించాలని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్‌కు శనివారం రహదారి విస్తరణ నిర్వాసితులు శనివారం వినతి పత్రం అందజేసి కోరారు. అనంతరం కూర దేవేందర్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణలో 2013నాటి భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఆర్ అండ్ఆర్ చట్టాన్ని కూడా అమలు చేయాలని కోరారు. కులవృత్తి మీదే ఆధారపడి జీవించే కుటుంబాలకు ప్రత్యేక ఉపాధి కల్పించాలన్నారు. పరిహారంలోనూ దుకాణాలు, నివాసాలకు ఒకే విధంగా అందజేయాలని కోరారు. ఇక్కడ విమలక్క, నాగరాజు, పంపరి అంజయ్య, ఆశోక్, గోపాల్, కూర లక్ష్మణ్, పారిపల్లి రాజు, తదితరులున్నారు.

# కన్నతల్లిని రోడ్డున పడేశారు

- 20 రోజులుగా వేములవాడ జాతర గ్రౌండ్ వద్ద వృద్ధురాలి నరకయాతన
- 'నమస్తే' కథనంతో అధికారుల స్పందన
- ఆమె వద్దకు వచ్చి సపర్యలు
- ఒంటిపై గాయాలు ఉండడంతో సిరిసిల్ల దవాఖానకు తరలింపు

వేములవాడ, మార్చి 29: నవమాసాలు మోసి, కనీ పెంచిన కన్నతల్లిని చివరిరోజుల్లో కంటికిరెప్పల్లా చూసుకోవాల్సిన కొడుకులు కర్కోటకుల్లా మారారు. వృద్ధాప్యంలో మగ్గుతున్న ఆమెకు చేవ చేయాల్సింది పోయి సిరిసిల్ల నుంచి వేములవాడకు తీసుకువచ్చి రోడ్డుపై పడేశారు. ఈ క్రమంలో 'దీన స్థితిలో వృద్ధురాలు' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితం కాగా, శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించారు. శనివారం సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి ఆమె వద్దకు వచ్చారు. ఆమెకు సపర్యలు చేసే సమయంలో ఒంటిపై ఉన్న గాయాలను చూసి చలించి పోయారు. స్నానం చేయించి బట్టలు మార్చారు. వృద్ధురాలిది సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలోని పెద్దూరుకు చెందిన గంగవ్వ (70)గా గుర్తించారు. ఆమెకు ఇద్దరు కొడుకులు ఉన్నారని, దాదాపు 20 రోజుల క్రితం ఆమెను కారులో తీసుకువచ్చి జాతర గ్రౌండ్ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ఎదురుగా మెట్లపై పడేసి వెళ్లిపోయినట్లు తెలుసుకున్నారు. అనంతరం వైద్యం కోసం ఆమెను జిల్లా శిశు సంక్షేమ శాఖ వాహనంలో సిరిసిల్ల జిల్లా దవాఖానకు తరలించారు. ఇక్కడ అంగన్‌వాడీలు సరస్వతి, శోభారాణి, శ్రీవాణి, సరోజన ఉన్నారు.



శిశు సంక్షేమ శాఖ వాహనంలో గంగవ్వను సిరిసిల్ల జిల్లా దవాఖానకు తరలిస్తున్న అధికారులు



ఎల్లారెడ్డిపేట : అల్మాస్‌పూర్‌లో ముందస్తు ఉగాది వేడుకల్లో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్, లబ్ధిదారులు



ముస్తాబాద్ : గూడెం ప్రభుత్వ పాఠశాలలో ముదస్తు ఉగాది వేడుకలు.. పంచాంగ పఠనం చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు

# ఘనంగా ముందుస్తు ఉగాది వేడుకలు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పచ్చడిని తయారు చేసి పంచిపెట్టారు. ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-ఎల్లారెడ్డిపేట/చందుర్తి/ఇల్లంతకుంట/ముస్తాబాద్/కోనరావుపేట/రుద్రంగి/వేములవాడ, మార్చి 29**



రుద్రంగి : ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకొంటున్న విద్యార్థులు



వేములవాడ : వేములవాడ అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉగాది పచ్చడి తాగుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ



కుమరస్వామిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

వీర్నపల్లి, మార్చి29: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ దేశరాజు కుమారస్వామి చారి అనారోగ్యానికి గురై ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. చికిత్స అనంతరం కామారెడ్డిలోని తన ఇంటికి చేరుకున్నాడు. కాగా, కుమారస్వామిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసానిచ్చినట్లు కుమారస్వామి తెలిపారు.

## పాఠశాలకు నీటి శుద్ధ యంత్రం వితరణ



గూడెం పాఠశాలకు నీటి శుద్ధ యంత్రం వితరణ చేస్తున్న యూనిమామోని ఫైనాన్సియల్ సర్వీసెస్ నిర్వాహకులు

ముస్తాబాద్, మార్చి 29 : మండలంలోని గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంచినీరు అందించాలని సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ సిరిసిల్ల) బ్రాంచి నిర్వాహకులు నీటి శుద్ధ యంత్రం వితరణ చేశారు. ఇక్కడ పాఠశాల ప్రధానో పాధ్యాయులు. లక్ష్మిపతి యునిమోనీ సీఈవో క్రిష్ణన్, జోనల్ మేనేజర్ టీ శ్రీనివాస్‌రెడ్డి, రీజనల్ మేనేజర్ డీ రాజేంద్రప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ ఈ నరేందర్, సిబ్బంది భానుప్రసాద్ గ్రామ ప్రతినిధులు శాడ శ్రీనివాస్, చిట్నేని అంజన్‌రావు, బొప్ప శ్రీధర్, సబ్బని కమలాకర్ బొప్ప విష్ణు, కోల అక్షయ్ పాల్గొన్నారు.

## రైతులతోనే సహకార సంఘం అభివృద్ధి



కోనరావుపేటలోని సింగిల్ విండో సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బండ నర్సయ్య

కోనరావుపేట, మార్చి 29: రైతులతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. అనంతరం నర్సయ్య మాట్లాడుతూ, సంఘం పరిధిలో రైతులకు రాయితీ రుణాలు అందించామన్నారు. మధ్యలో పనులు నిలిచిపోయిన పెట్రోల్ బంక్‌ను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. సంఘాన్ని దినదిన అభివృద్ధి చేయడంలో రైతులు ముందుండాలని కోరారు. ఇక్కడ సింగిల్ విండో వైస్‌చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, బ్యాంక్ మేనేజర్ శర్మ, సీఈవో కేశవులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు



పెద్దలింగాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ బావి వద్ద కంచె ఏర్పాటు చేయిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్

ఇల్లంతకుంట, మార్చి 29 : మండలంలోని పలు ప్రధాన రోడ్ల పక్కన వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉండగా ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ శనివారం రక్షణ కంచెలు ఏర్పాటు చేయించారు. మండలంలోని ప్రధాన రహదారుల వెంకటి ఉన్న వ్యవసాయ బావులను రక్షణ కంచెలు ఏర్పాటు చేయించారు. మండలంలోని పెద్దలింగాపూర్, దాచారం గ్రామాల్లో ప్రధానంగా వ్యవయా బావులు ఎక్కువగా ఉండడంతో కంచెలను ఏర్పాటు చేయించారు. వారం రోజుల క్రితం పెద్దలింగాపూర్ గ్రామ శివారులో ఒక యువకుడు బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. ఈ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజేందర్‌తోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దవాఖానకు వచ్చే వారితో మర్యాదగా మెలగాలి



కోనరావుపేటలో తేలు కాటుకు గురైన గంగారాం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో రజిత

కోనరావుపేట, మార్చి 29: ప్రభుత్వ దవాఖానకు వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా వైద్యాధికారి రజిత ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా దవాఖానలో రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. రోగుల పట్ల మర్యాదగా నడుచుకుంటూ ఓపికతో వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. మండల కేంద్రానికి చెందిన పని గంగారాం రాత్రి సమయాన పొలం వద్ద తేలు కుట్టి దవాఖానకు వస్తే సిబ్బంది తలుపులు తీయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గంగారం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యులు సురేశ్‌కుమార్, సీహెచ్‌వోలు బాలచంద్రం, కృష్ణమూర్తి తదితరులున్నారు.

### ఘనంగా 'శ్రీవాణి' వార్షికోత్సవం

ఇల్లంతకుంట, మార్చి 29 : మండల కేంద్రంలోని శ్రీవాణి హైస్కూల్‌లో వార్షికోత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ కోహెడ సత్యనారాయణతోపాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### 'అగ్నివీర్'కు లక్ష్మీపూర్ యువకుడి ఎంపిక



సాయితేజ

సిరిసిల్ల రూరల్, మార్చి 29: అగ్నివీర్‌కు తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామ యువకుడు వట్టిమల్ల సాయితేజ ఎంపికయ్యాడు. వట్టిమల్ల సాయితేజ తల్లిదండ్రులు లక్ష్మణ్, రాణి వ్యవసాయ పనులు చేస్తూ కుమారుడిని చదివించారు. దీంతోపాటు లక్ష్మణ్ స్కూల్‌కు ఆటో నడిపేవాడు. తల్లిదండ్రుల కష్టాన్ని చేస్తూ పెరిగిన సాయితేజ భారతదేశ సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో రెండేళ్లుగా కరీంనగర్‌లో ఉంటూ శిక్షణ పొందుతున్నాడు. ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ జనరల్ డ్యూటీ కేటగిరి ఫలితాల్లో ప్రతిభకనబరిచి తన స్వప్నం సాకారం చేసుకున్నాడు. సాయితేజను గ్రామ యువకులు, పెద్దలు అభినందించారు.

### చెట్టు పైనుంచి పడి వ్యవసాయ కూలీ మృతి



ఆనందం (ఫైల్)

సిరిసిల్ల రూరల్, మార్చి 29 : తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో చెట్టు పైనుంచి పడి వ్యవసాయ కూలీ మృతి చెందాడు. గ్రామానికి చెందిన బంటు ఆనందం (45) వ్యవసాయ కూలీగా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. యథావిధిగా శనివారం ఉదయం గ్రామంలో చింత చెట్టు కాయలు తెంపేందుకు కూలీగా వెళ్లాడు. మధ్యాహ్నం వేళలో చెట్టు పైనుంచి జారి కిందపడ్డాడు. తీవ్రగాయాలైన ఆనందంను కుటుంబసభ్యులు, స్థానికులు సిరిసిల్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. ఆనందంకు భార్య రేణ, కొడుకు మహేందర్ (14), కూతురు శశిల (10) ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సివిల్ రైట్స్ డే

ఎల్లారెడ్డిపేట/వేములవాడ రూరల్/కోనరావుపేట/ఇల్లంతకుంట, మార్చి 29: ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా, వేములవాడ రూరల్ మండలం జయవరం, కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట, వీర్నపల్లి మండలంలోని బావ్‌సింగ్ నాయక్ తండా, ఇల్లంతకుంట మండలంలోని రేపాక పంచాయతీ ఆవరణల్లో శనివారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. మానవ హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతనిధులు, తదితరులు పాల్గొన్నారు.

### క్రైస్తవుల కొవ్వొత్తుల ర్యాలీ

ఎల్లారెడ్డిపేట, మార్చి 29: రాజమండ్రిలో నాలుగు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాలది ముమ్మాటికీ హత్యేనని మండలంలోని క్రైస్తవులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. పాస్టర్ హత్య వెనకున్న వారిని గుర్తించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సర్కిల్ అధ్యక్షుడు రాజేశ్, ప్రేమ్‌కుమార్, కులేరి కిశోర్‌కుమార్, మధుబాబు, రూబెన్, జోనాతన్, గిద్యోను, ఏసుదాసు, జోషి తదితరులు ఉన్నారు.

### పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల రూరల్, మార్చి 29 : రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెల్ముల స్వరూపారెడ్డి అన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో సిరిసిల్ల ఏఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేసవి కాలంలో పశువులకు వచ్చే వ్యాధులపట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, మండలాధ్యక్షుడు ప్రవీణ్, డైరెక్టర్లు, రైతులు, వైద్యులున్నారు.

### కేక్ కట్ చేసి.. స్వీట్లు పంచి..

సిరిసిల్ల రూరల్, మార్చి 29 : బీఆర్ఎస్ నేత గుండు ప్రేమ్‌కుమార్ జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. సెస్‌చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నేత గూడూరి ప్రవీణ్‌తోపాటు పార్టీ నేతలు ప్రేమ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, బొల్లి రామ్మోహన్, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, బండి జగన్, సురభి నవీన్ రావు, అమర్‌రావు, ముత్యంరెడ్డి, అనిల్ గౌడ్, అఫ్రోజ్, కొయ్యెడ రమేశ్ తదితరులున్నారు.

### బెంచీల వితరణ

వేములవాడ, మార్చి 29: వేములవాడ కోర్టుకు వచ్చే ప్రజల సౌకర్యార్థం బెంచీలను న్యాయవాది గడ్డం జలపతి రెడ్డి శనివారం అందజేశారు. తమ తల్లిదండ్రులు నీలమ్మ వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం బెంచీలను అందజేశానని ఆయన తెలిపారు. జలపతి రెడ్డిని న్యాయవాదులు సన్మానించి సత్కరించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, గంగరాజు తదితరులున్నారు.

### చికిత్స పొందుతూ మృతి

ఎల్లారెడ్డిపేట, మార్చి 29: బొప్పాపూర్‌లో నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన చిన్న గొల్లగంగయ్య చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, బొప్పాపూర్‌కు చెందిన బుర్రవేణి కొండయ్య వద్ద గంగయ్య గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. గత బుధవారం రాత్రి గంగయ్య తన ఎక్సెల్ వాహనంపై ఇంటికి వెళ్తుండగా బొప్పాపూర్‌కు చెందిన బిస్క సత్యం ఎక్సెల్ వాహనంతో గంగయ్య వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. గంగయ్యకు తీవ్రగాయాలుకాగా, చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

### వాటర్ ప్యూరిఫయర్ వితరణ

ఎల్లారెడ్డిపేట, మార్చి 29: తిమ్మాపూర్ ప్రభుత్వోన్నత పాఠశాలకు యూనిమోని సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫయర్‌ను అందించినట్లు ఎంఈవో కృష్ణహరి తెలిపారు. శనివారం పాఠశాలలో ప్యూరిఫయర్‌ను ఏర్పాటు చేసి మాట్లాడారు. యూనిమోని సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి ప్యూరిఫయర్‌ను అందించిందన్నారు. ఇక్కడ సంస్థ జోనల్ మేనేజర్ టీ. శ్రీనివాస్‌రెడ్డి, రీజనల్ మేనేజర్ డీ రాజేంద్రప్రసాద్, మండల ప్రతినిధి వీ శంకర్, ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రావు, భాస్కర్, ఆశ్లేష, ఆనంద్, నాగరాణి, నారాయణ, పద్మజ ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించాలి



సమావేశంలో బీసీల పోరుగర్జన వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల టౌన్, మార్చి 29: అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచుతూ చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి అమలు చేయాలన్న డిమాండ్లతో ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'బీసీల పోరు గర్జన' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేశ్‌యాదవ్, పట్టణాధ్యక్షుడు తడక కమలాకర్, తొట్ల రాములు, బచ్చు ప్రసాద్, కొండ విజయ్, బోయిని శ్రీనివాస్, వీరబోయిన శ్రీనివాస్, సామల తిరుపతి, జక్కని దామోదర్, బోయిని కమల్, చిందం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ అటవీ ప్రాంతంలో కోతులకు ఆహారం అందిస్తున్న బాల్‌రెడ్డి

## అడవిలో వానరాల ఆకలి తీర్చుతూ..



పెద్దమ్మ అటవీ ప్రాంతంలో తొట్టిలో తాగునీరు నింపుతున్న బాల్‌రెడ్డి

గంభీరావుపేట, మార్చి 29: మండలంలోని పెద్దమ్మ అటవీ ప్రాతంలో వానరాలకు గోరంటాల వీఎస్ఎస్ కమిటీ మాజీ చైర్మన్ కొలుముల బాల్‌రెడ్డి తాగునీటితోపాటు ఆహారం అందిస్తున్నాడు. మండుతున్న ఎండలతో అటవీ ప్రాంతంలో చుక్కనీరు దొరక్క కోతులు దాహార్తిని తీర్చుకోవడానికి అలమటిస్తున్నాయి. దీంతో తన వంతుగా కొద్ది రోజులుగా అక్కడ ఏర్పాటు చేసిన తొట్టులలో ట్రాక్టర్ సహాయంతో తాగు నీరు పోస్తూ, వాటికి ఆహారంగా ప్యాలాలు వేస్తున్నారు.

# ప్రార్థనలు ఫలించి సమాజానికి మంచి జరగాలి

- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఇఫ్తార్ విందులో ముస్లింలతో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

బోయినపల్లి,(వేములవాడ) మార్చి 29: ఉపవాస ప్రార్థనలు ఫలించి సమాజానికి మంచి జరగాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రంజాన్ మాసం పురస్కరించుకొని జోగినిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం తడగొండ గ్రామంలోని మదీన మాజిద్ కమిటీ ముస్లింలకు ఇఫ్తార్ విందు నిర్వహించింది. దీనికి అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సామూహిక ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు సుంకె ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, మాజీ జడ్పీటీసీ కొంకటి లచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ సర్పంచ్ చిందం రమేశ్, చేపూరి కనుకయ్య, బీఆర్ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మేడుదుల మల్లేశం, డాక్టర్ రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ కమల్‌గౌడ్, గురజాల కోటి, బుర్ర రాజు, తడగొండ రాజేశ్, గోగురి తిరుపతిరెడ్డి, డాక్టర్ సత్యం, దూస మధు, మాజిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కమిటీ గౌరవాధ్యక్షుడు హైమద్ హుస్సేన్, మొలిశాబ్ సభ్యులు మహ్మద్ హుస్సేన్, మమ్మద్ లతీఫ్, మమ్మద్ ఇస్మాయిల్, ఎస్ కె షాదుల్లా తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE



★ కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం–1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565

PLOT FOR SALE



★ ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

LOST

★ Boga Rajendraprasad S/o. Manikyam, H.No. 8-90, Avunoor, Mustabad mandal, Rajanna Sircilla Dist. My Passport No. Q509095 Lost by travelling If any one find please Cell. 8978974415.
NTK-00000

CHANGE OF NAME

★ I Manda Anuja W/o Manda Sampath (Old Name), H.No. 3-49, Malkapur, Boinapally mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Manda Anusha W/o Sampath (New Name)
NTK-00000

★ I Mulige Aarvi D/o Mulige Srinivas (Old Name), H.No. 4-107/1, Gopalraopally, Thangallapally mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Mulige Hanvitha D/o Mulige Srinivas (New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189